# కమలాపూర్ వాసుకి డాక్టరేట్ ప్రధానం.

**సమయజ్యోతి న్యూస్ కమలాపూర్.**

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పుల్ల కుమారస్వామికి శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది .పుల్ల కుమారస్వామి ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పి హెచ్ డి పూర్తి చేసిన సందర్భంగా ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేసినట్టుగా కాకతీయ యూనివర్సిటీ తెలియజేయడం జరిగింది. పుల్లకుమార స్వామి డాక్టరేట్ ప్రధానం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. డాక్టరేట్ పొందిన పుల్ల కుమారస్వామిని అల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ , పుల్ల నవీన్ మరియు పుల్ల వర్షిత్ లు డాక్టరేట్ పొందిన సందర్భంగా బొకె ఇచ్చి , శాలువాతో సత్కరించారు. డాక్టర్ పుల్ల కుమారస్వామిని ఆదర్శంగా తీసుకుని ఇంకా కమలాపూర్ మండల విద్యావంతులు పి హెచ్ డి లు చేయాలని పుల్ల శ్రీనివాస్ ఆకాంక్షించారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 28 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ పట్టణంలోని జామ మస్జీద్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందు కు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలకు, యువకులకు ఖజుర్ తినిపిస్తూ రోజని విరమించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం అంత ముస్లిం సోదరులందరు ఆహారం తీసుకోకుండా దాదాపు 15 గంటలు కనీసం నీరు కూడా తాగకుండా రోజా చేపడతారని రంజాన్ సందర్భంగా ఆ అల్లాహ్ దీవెనలు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసు శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బాధిత ముత్యాల దేవేందర్ కుటుంబాన్ని క్షేత్రస్థాయిలో పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు ఆయన వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి, నాయకులు ఓరుగంటి తిరుపతి పాల్గొన్నారు



# రాజీవ్ యువ వికాసం పథకం యొక్క తేదీని పొడిగించాలి.

**సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్:**



నిరుద్యోగుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం యొక్క తేదీని పొడిగించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బడుగు రాజేశ్వర్ మహారాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎస్సీ ,ఎస్టీ , బీసీ ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం గడువు ఏప్రిల్ 4 వ తేదీన ముగియడంతో ఈ పథకం కోసం దరఖాస్తు చేస్తున్న నిరుద్యోగులు కుల ధ్రువీకరణ పత్రం,ఇన్కమ్ సర్టిఫికెట్లు తాసిల్దార్ కార్యాలయంలో తీయడంలో ఆలస్యం అవుతుందని అన్నారు. కుల ధ్రువీకరణ పత్రం, ఇన్కమ్ సర్టిఫికెట్లు లేక అనేకమంది నిరుద్యోగులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోలేక నష్టపోతారని అన్నారు. కావున ప్రభుత్వం ఈ పథకం యొక్క గడువును పెంచాలన్నారు.

# వరల్డ్ టీబీ డే పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

వరల్డ్ టీబీ డే 2025,వందరోజుల టిబి కార్యక్రమం లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా టీబీ వైరస్ కనుగొన్న ప్రొఫెసర్ రాబర్ట్ కోచ్ చిత్రపటానికి పూలమాల వేసి,జ్యోతి ప్రజ్వలన గావించి,సమావేశం లో పాల్గొన్న అనంతరం వరల్డ్ టీబీ డే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లా లో టీబీ కేసెస్ వివరాలు,ఎంతమందికి స్క్రీనింగ్,ఎక్స్ - రే పరీక్షలు నిర్వహించారనే గురించి వివరించారు. ఈ కార్యక్రమం నందు టీబీ ముక్తి పంచాయితీలను గుర్తించి వారికి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. టీబీ వ్యాధితో పోరాడి టీబీ పై గెలిచిన టీబీ ఛాంపియన్ లు



కార్యక్రమంలో పాల్గొన్నారు.రాబర్ట్ కోచ్ సైంటిస్ట్ టీబీ వ్యాధి కలిగించే క్రిమిని కనుగొని 150 సం.లు అయినప్పటికీ మనం పోరాడుతున్నామని అన్నారు.డా. రమా అశోక్ చారిటబుల్ ట్రస్ట్ 5 టీబీ పేషెంట్స్ ను దత్తత తీసుకుని నిక్షయమిత్ర ఆద్వర్యం లో ఫుడ్ బకెట్స్ అందించారు. ఈ టీబీ కార్యక్రమంలో బాగా పనిచేసిన వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టిబి వంద రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేశారని కలెక్టర్ వైద్యసిబ్బందిని అభినందించారు. వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల పై పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డెరైక్టర్ జై సింగ్ రాథోడ్,జిల్లా వైద్యాధికారి నరేందర్,వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కడుపు నొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్య

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**

బేల మండలం గూడ గ్రామానికి చెందిన గోడె సూర్యబాన్ అనే యువకుడు కడుపునొప్పి భరించలేక గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే యువకుడిని చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించి రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మండల పోలీసులు మృతుదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. అనంతరం వారు తెలిపిన వివరాల ప్రకారం బేల మండలంలోని గూడ గ్రామానికి చెందిన గోడే సూర్యభాన్ గత కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడని తెలిపారు. అయితే కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ విషయం తెలుసుకున్న బేల మండల నాయకుడు,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డిలి రిమ్స్ కు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడే అవినాష్, బేల మండల కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాన్ శ్యామ్,గూడ మాజీ సర్పంచ్ తాక్రే తన్నా,మాజీ ఉప సర్పంచ్ దైరావన్,సుమిత్,సూరజ్,తది తరులు ఉన్నారు.



# ఇఫ్తార్ విందుకు హాజరైన రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్,డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బాల్కొండ మండల కేంద్రంలోని జామ మసీదులో శుక్రవారం ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్,డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డితో కలిసి ఇఫ్తార్ విందుకు హాజరైనారు. కులమత భేదాలకు తావు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండాలని ఆకాశించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్,ఆర్ ఐ లు భరత్, గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ మర్కజ్ కమిటీ అధ్యక్షుడు షాహిద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్ మైనార్టీ నాయకులు మహమ్మద్ యూనుస్,మహమ్మద్ అన్వర్,షేక్ జావిద్, సయ్యద్ రియాజుద్దీన్, మహమ్మద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తౌట్ అరవింద్,ప్రవీణ్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సాగర్ యాదవ్, యూత్ అధ్యక్షుడు గాండ్ల రాజేష్,నాయకులు ఇఫ్తాఖారొద్దీన్, కన్న పోశెట్టి ప్రసాద్ గౌడ్,మర్కజ్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ కేసులలోబాధితులకు న్యాయం జరగాలి: ఉప్పారపు సత్యరాజ్

**సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్:**

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రత్న సాన్వి వెల్ఫర్ సొసైటీ వ్యవస్థాపకుడు ఉప్పారపు సత్యరాజ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ బృందం జిల్లాలో పర్యటించిన సందర్భంగా ఆయన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో బాధితులకు పరిహారం అందించడంలో వేగవంతంగా చర్యలు చేపట్టాలన్నారు. దళిత, గిరిజన మహిళలపై దాడులు అత్యాచారాలు హత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. వీటిని నిర్మూలించడానికి కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించిన ప్రతి దళిత, గిరిజనులకు సత్వర న్యాయం జరిగేలా కమిషన్ కృషి చేయాలని ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కోరారు.




# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి -బిషప్ సంజయ్ ఆనంద్.

**సమయజ్యోతి/తార్నాక:**

దేశ వ్యాప్తంగా క్రైస్తవులపై జరుగుతున్న దాడులను సంస్కృతికి వెంటనే ఫుల్ స్టాప్ పెట్టాలనీ నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బిషప్ సంజయ్ ఆనంద్, ప్రధాన కార్యదర్శి బక్క ఏలియా ఎ అన్నారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలన్నారు. ఇటీవల విజయవాడలో చోటు చేసుకున్న పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్రైస్తవ సమాజం నేడు గొప్ప క్రైస్తవ యోధుడు, సైనికున్ని కోల్పోయిందన్నారు. ప్రవీణ్ పగడాల మృతి తీరని లోటన్నారు. ఎంతో పేరున్న పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవుల్లో అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నిగ్గు తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఒక వైపు ప్రభుత్వాలు రోడ్డు ప్రమాదం అని చెప్తుంటే మరో వైపు ప్రవీణ్ను దారుణంగా చంపినట్లు సంఘటనను బట్టి క్రైస్తవ నాయకులు పేర్కొంటున్నారు. కావునా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తెలంగాణ ప్రభుత్వం చోరవ తీసుకుని ప్రవీణ్ మృతిపై సమగ్రమైన విచారణ చేపట్టాలనీ డిమాండ్ చేశారు. ప్రవీణ్ మృతి చెందిన విధానాన్ని పరిశీలిస్తే రోడ్డు ప్రమాదం కాదని అనుమానం వ్యక్తం చేశారు. బాద్యులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలతో పాటు సమాజంపై ఉందన్నారు. క్రైస్తవులకు రక్షణ కల్పించాలనీ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.



# హైదరాబాద్ ను స్పోర్ట్స్ హబ్ గా తీర్చి దిద్దాలి,

## నేషనల్ కియో కరాటే ఛాంపియన్ షిప్ లో స్పీకర్, గడ్డం, టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.

**సమయజ్యోతి హైదరాబాద్**

కరాటే ప్లేయర్ గా నా జీవితంలో మరిచిపోలేని రోజ ని,మార్షల్ ఆర్ట్స్ నా జీవితంలో భాగం, నేషనల్ కరాటే పోటీలను గొప్పగా నిర్వహించేందుకు సహకరించిన సీఎం రేవంత్,మంత్రులు బృందానికి హృదయ పూర్వక అభినందనలు తెలియ జెస్తున్నామని స్పీకర్ గడ్డం ప్రసాద్ పేర్కొన్నారు,.స్పోర్ట్స్ పరంగా యంగ్ డైనమిక్ సీఎం రేవంత్ నాయకత్వంలో ఎమర్జింగ్ అవుతోంద న్నారు.సీఎం రేవంత్ ఆశయం తెలంగాణ స్పోర్ట్స్ హబ్ గా అవతరించడం ఆత్మ రక్షణకు..ఆత్మ స్థైర్యం నింపే కరాటే ఎంతో అవసరమన్నారు,ప్రస్తుత పరిస్థితుల్లో చిన్ననాటి నుంచే కరాటే నేర్చుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.ముఖ్యంగా బాలికలు కరాటే నేర్చుకోవాలని నా సలహా సూచన 2027 ఆసియా కరాటే ఛాంపియన్ షిప్ పోటీల నిర్వహణకు సీఎం రేవంత్ సానుకూలంగా ఉన్నారన్నారు,ప్రపంచ బాక్సర్ నిఖత్ జరీన్ నా మిత్రుడు కూతురు కావడం గర్వించదగిన విషయం,గ్రామస్థాయిలో కరాటే నేర్చుకోవడం పట్ల అవగాహన కల్పించాలి గతంలో లేని విధంగా తెలంగాణలో క్రీడలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దశాబ్దాల క్రితంఆఫ్రో-ఆసియన్ గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్కు ఆతిథ్యం ఇచ్చిన హైదరాబాద్.. భవిష్యత్తులో ఒలింపిక్స్ వేదిక కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు, తెలంగాణ నుంచి ప్రపంచ ఛాంపియన్లను తయారు చేయడమే మా ప్రధాన లక్ష్యం2036 ఒలంపిక్స్ దృష్టిలో పెట్టుకొని సమగ్ర క్రీడా విధానాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుదలగా ఉందన్నారు, దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండేదుకు సీఎం రేవంత్, మంత్రుల బృందం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు, టి, పి, సి, సి, అధ్యక్షులు మహేష్ కుమార్ మాట్లాడు తూహైదరాబాద్ ను "స్పోర్ట్స్ హబ్"గా తీర్చిదిద్దడమే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారుయువత చెడు వ్యసనాలకు బారినపడకుండ ఆటలను(క్రీడలను) అలవాటు చేసుకోవాలన్నారు ఆయా క్రీడల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలన్నారు,యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలో స్పోర్ట్స్ యూనివర్సిటీని నిర్మించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది.బడ్జెట్ లో 465 కోట్ల కేటాయింపులు క్రీడల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి కి నిదర్శనం అన్నారు,స్పోర్ట్స్ భారీగా నిధులు తీసుకొచ్చిన శాప్ చైర్మెన్ శివ సేన రెడ్డికి, కేటాయించిన సిఎం రేవంత్ కి అభినందనలు తెలిపారు, కార్యక్రమం లో స్పీకర్ గడ్డం ప్రసాద్,శాప్ చైర్మెన్ శివసేన రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, , నేషనల్ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు భరత్ శర్మ, స్థానిక కార్పొరేటర్ రాగం నాగేంద్ర యాదవ్ లు పాల్గొన్నారు,






## హరి ష్ రావు, కే టి ఆర్ లు వచ్చే ఎన్నికల్లో మాజీలు ఖావడం ఖాయం,

### హరీష్ రావు, కేటిఆర్ లపై మెట్టు సాయి కుమార్

**సమయజ్యోతి హైదరాబాద్**

సిద్ధిపేట నుండి హరీష్ రావు సిరిసిల్ల నుండి కేటిఆర్ లు వచ్చే ఎన్నికల్లో మాజీలు కావడం ఖాయమని,ఫిషర్ మేషన్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయి కుమార్ తెలిపారు, అసెంబ్లీ సాక్షిగా అపద్దాలు మాట్లాడుతున్నారని,నాయకులు ఎన్ని అపద్దాలు మాట్లాడిన అవి నిజాలు కావన్నారు,కేటిఆర్,హరీష్ రాష్ట్రానికి పట్టిన శని,సీఎం రేవంత్ రెడ్డిని చుస్తే వాళ్లకు కడుపు మండుతుందన్నారు.సిరి సిల్ల, సిద్ధిపేట దొంగలు హరీష్ రావు,కేటిఆర్ కుట్రలు సాక్షాత్తు కనిపిస్తున్నవి,2023 లో హరీశ్ రావు, కేటిఆర్ లు గప్లత్ లో గెలిచారన్నారు,ప్రజలను మోసాలు చేసి మీసాలు మెలేస్తున్నారు,రైతులకు సంకెళ్లు,వేసిన చరిత్ర ను ప్రజలు మర్చి పోరన్నారు.తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఇబ్బంది పెట్టింది మీరు,మీ దుర్మార్గాలను రాష్ట్ర ప్రజలు ముందే గమనించారన్నారు,ఇప్పటికే ప్రజలు బి ఆర్ ఎస్, ను వంద ఫీట్ల గోతిలో బొందపెట్టారు.బీజేపీ చెప్పే ప్రతి అపద్దపు మాటను బి ఆర్ ఎస్ సోషల్ మీడియా నిజం చేయడానికి అష్ట కష్టాలు పడుతుందన్నారు,




## పోచారం మున్సిపాల్టీ లో అక్రమ కట్టడాలు కూల్చివేత

**సమయజ్యోతి / బోడుప్పల్**

పోచారం మున్సిపల్ పరిధిలో అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల లాగ వెలుస్తున్న క్రమములో స్థానికుల పిర్యాదుతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు రెవిన్యూ సిబ్బంది విచారణలో సర్వే నంబర్ 35 లో అక్రమ కట్టడాలను గుర్తించారు. అక్రమ నిర్మాణాలను రెవిన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు పోలీస్ బందోబస్తూ మధ్య తహసీల్దార్ రజని ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్ ఆధ్వర్యంలో అక్రమ. నిర్మాణాలను కూల్చి వేశారు. ఈ కార్యక్రమం లో అర్ ఐ సాయిరాం రెవిన్యూ సిబ్బంది పోలీస్ లు పాల్గొన్నారు.



## నష్టాల్లో పెట్రోల్ బంకులు

**సమయజ్యోతి హైదరాబాద్**

పెట్రోల్ బంకులు విపరీతంగా పెరిగి పోతున్నాయి, అసలే బంకులు నష్టాల్లో నడుస్తుంటే కామిటేషన్ గా బంకులకు పర్మిషన్ లు తెచ్చు కొని నష్టాల్లో నడుపు తున్నట్లు స్థానికులు వివరిస్తున్నారు,పెట్రోల్ బంకు నడపాలంటేనే అనేక ఇబ్బందులు ఎదుర్కోవ ల్సి వస్తుందని డీలర్లు వివరిస్తున్నారు, కిలో మీటర్ చొప్పున ఒక బంకు పెట్టడం వలన రాను రాను గిరాకీలు తగ్గి పోయి, కిరాయి లు, లేబర్ ల వేతనాలు, డైలీ ఖర్చులు, విద్యుత్తు బిల్లు లు మీద పడుతున్నాయని,మహా రాష్ట్ర, కర్ణాటక, ప్రాంతాల్లో పెట్రోల్ రేటు తగ్గించడం తో రోజు ఇక్కడికి వచ్చే వాహనాలు, పెద్ద పెద్ద లారీలు, అక్కడే పోసుకుంటు న్నా రని, వాహనాలు పెరుగుతున్న నేపత్యం లో డీలర్లు నష్టాల్లో బంకులు నడపాల్సిన పరిస్థితి ఏర్పండిదన్నారు, సారంగాపూర్ లోని సత్య సాయి పెట్రోల్ బంక్ యజమాని లింబా రెడ్డి 25 సంవత్సరాలనుండి బంకును నడు తున్నా, తనకు ఏ మాత్రం లాభాలు రాక స్వంత కర్చు లతో ఉద్యోగస్థుల ను పోషిస్తున్నాడు, నిజామాబాద్ నుండీ బోధన్ వరకు మూడు నుండీ నాలుగు బంకు లు మాత్రమే ఉండేవని, కానీ ఇప్పుడు సుమారు 15 బంకు లు వేశారని,అడుగడుగునా బంకులు వేయడం తో డీలర్ లు అనేక నష్ట పోవాల్సి వస్తుందన్నారు, గతం లో కొత్తగా బంకును పెట్టాలనుకున్నా, డిపాజిట్ లేకున్నా బంకు వేసేవారు, కానీ ఇప్పుడు బంకు పెట్టాలన్నా 50లక్షల డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు, నేడు ఎస్సి ఎస్టీ, బి సి, లతో పాటు వికలాంగులు, మహిళలకు సైతం బంక్ పర్మిషన్ ఇచ్చే టప్పుడు డీలర్ కు లాభాలు వస్తాయా లేదా విచారణ జరిపి పర్మిషన్ ఇవ్వాలని,కనీసం నెలకు 150 కే,ఎల్ అమ్మితే కానీ బంకు డీలర్ కాస్త ఖర్చులు వెళ్ళిపోతాయన్నారు తాను సారంగా పూర్ లో లక్ష రూపాయల ఆయిల్ అమ్మి సగానికి నష్ట పోయాడు, చాలా మంది డీలర్ లు నష్టాల్లో నడుపడం తో తమ ఆస్తులు తాకట్టు పెట్టి బ్యాంక్ లలో రుణాలు తీసుకొని నడుపుతున్నారని ప్రభుత్వం పెట్రోల్ డీలర్ లను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



## ఇఫ్తార్ విందుకు హాజరైన కే టీ ఆర్, పద్మారావు గౌడ్

**సమయజ్యోతి హైదరాబాద్**

సికింద్రాబాద్ నియోజకవర్గం లోని బౌద్ధనగర్ లోని వారాసిగుడా లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బీ.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే.టీ.ఆర్. మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు సర్వ మత సౌభా తృత్వాన్ని చాటుతాయని అన్నారు. తెలంగాణా రాష్ట్రం అన్ని మతాల ప్రజల సహా జీవనానికి ప్రతీకని చెప్పారు. ఇఫ్తార్ విందుకు హాజరు కావడం ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ముస్లిం లు పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ,రాసూరి సునీత, యువ నేత రామేశ్వర్ గౌడ్, నిర్వాహకులు బషీర్, అబ్దుల్, మునావర్, తదితరులు పాల్గొన్నారు.





## తుంకుంట లో చైన్ స్నాచింగ్ 2 తులాల పుస్తెలతాడు ఆపహరణ

**సమయజ్యోతి, మేడ్చల్ జిల్లా 28 :**

లిఫ్ట్ ఇస్తానని నమ్మబలికి మహిళ మెడలో నుండి ఒక వ్యక్తి బంగారు పుస్తెలతాడు లక్కెల్లాడు. ఈ సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. భాదితురాలు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు .... తుంకుంట మునిసిపల్ దేవర యాంజాల్ కు చెందిన సరపల్లి వరలక్ష్మి 80 పెద్దకొడుకు వద్ద ఉండేది. చిన్న కొడుకు దగ్గర కొన్ని రోజులు ఉండడానికి కిసర మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి వెళ్ళింది. పింఛన్ డబ్బుల కోసం ఆమె శుక్రవారం దేవర యాంజాల్ కు వెళ్లి తిరిగి మధ్యాహ్నం ఇంటికి వెళ్ళడానికి దొంగల మైసమ్మ చౌరస్తా(తందూరి) ఆటోస్టాండ్ వేచి ఉంది. అదే సమయంలో ద్విచక్ర వాహనం పై వచ్చిన ఒక వ్యక్తి లిఫ్ట్ ఇస్తానని నమ్మబలికి మాటల్లో పెట్టాడు. అదును చూసుకుని కొద్ది దూరం వెళ్లి పక్కనే ఉన్న వెంచర్ వద్దకు తీసుకెళ్లాడు. వృద్దురాలు మెడలో నుండి బంగారు చైన్ స్నాచింగ్ చేసాడు. మహిళ తెరుకునేలోపే అక్కడ నుండి పరారి అయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. భాదితుల ఫిర్యాదు మేరకు 2 తులాల పుస్తెలతాడు ఆపహరణకు గురైనట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు. పోలీసులు నేరస్తుడిని పట్టుకోవడం కోసం సీసీ కెమెరాలను జల్లెడ పడుతున్నారు. బైక్ పై వచ్చిన వ్యక్తి దాదాపు 25-30 మద్య వయస్సు ఉంది తెలుపు, ఆకుపచ్చ రంగు చొక్కా వేసుకుని ఉన్నట్లు తెలిపారు.



